## మినీకథ




ఇంటర్వెల్‌లో లైట్లు వేశారు హాల్లో. ఆఫీసరు సెలవు పెట్టాడని తెలిసి మాట్నీ కొచ్చిన జగన్నాథం కాఫీ త్రాగడానికని లేచాడు. యథాలాపంగా ఆడవాళ్ళ సీట్ల వేపు చూసేసరికి పక్కింటి పార్వతి కనబడింది. ఆమెతో బాటు తన భార్యకూడా వచ్చిందేమోనన్న అనుమానం కలిగింది.

పార్వతి వంగుని పక్కను న్నామెతో మాట్లాడు తోంది. పార్వతి కాస్త తప్పుకుంటే తన భార్య వుందో లేదో చూడొచ్చు. కాని ఎంతకీ పార్వతి తప్పుకోదే?

కాని అంతకు ముందే పార్వతి జగన్నాథాన్ని చూసి అతని భార్య కామేశ్వరి కనబడకుండా అడ్డంగా నిల బడిందని జగన్నాథానికి తెలియదు.

సినిమా వదిలే వేళకు ముందుగా బయట పడి ఆడవాళ్ళ గేటు దగ్గర కాపలా వేశాడు జగన్నాథం కాస్త దూరంగా నిలబడి.

సందేహం లేదు తన భార్య కూడా వచ్చింది. తప్పదగ లేదు, డబ్బుండగ లేదు. ఆశ్చర్యపోయి ఆలో చించాడు.

"పింపాకెట్లు తెప్పించడంలోను, కూరలు, సరు కులు కొనడంలోను ఆడవాళ్ళు కమిషన్ కొట్టేసి వాళ్ళకి కావలసిన వస్తువులు కొనుక్కుంటారు. మనం ఆఫీసు నుంచి యింటి కొచ్చే వేళకు హాయిగా మాట్నీలకు, షాప్ షాపులకు వెళ్ళి వస్తుంటారు. అందుకే నేను ప్రత్యేకించి డబ్బులివ్వను. డబ్బంతా నా దగ్గరే వుంచుకుని మానేజి చేస్తా"నని ఓ మిత్రుడు మాటల సందర్భంలో చెప్పిన విషయం గుర్తుకొచ్చింది జగన్నా థానికి.

ఆఫీసు నుంచి మామూలుగా వచ్చే వేళకు యింటికి వచ్చాడు జగన్నాథం.

కామేశ్వరి పని హడావిడిలో మామూలుగానే వుంది. పిల్లలు ముందు గదిలో చదువుకోవడం చూసి వంటిం ట్లోకి వచ్చి "పార్వతి సినిమాకి వెళ్ళినట్లుంది యివాళ. ఆ మీదుగా ఆఫీసు నుంచి వస్తుంటే గేట్లోంచి వస్తూ కనబడింది" అన్నాడు జగన్నాథం.

ఏదో వస్తువు వెతుకుతున్నట్లుగా మొహం చాటే సింది కామేశ్వరి.

'ఎంత తెలివి? ఆఫీసు ఎగ్గొట్టి తను సినిమాకి వచ్చింది చెప్పకుండా ఆవిడ వెళ్ళిందని అంటాడు! అనుకుంది లోపల.' తన్ను కూడా చూశాక ఎందుకో యీ ముసుగులో గుద్దులాటలాగ అడగడం? తనేం చెప్తుందో విందామని కాకపోతే-'అనుకుంది.

"ఆ నన్ను కూడా బలవంతంగా తీసి కెళ్ళింది. వెధవ సినిమా ఏం బాగాలేదు. నేను మిమ్మల్ని అడగలేదు. నా దగ్గర డబ్బుల్లేవని అన్నా వినక లాక్కెళ్ళింది. ఆ డబ్బులావిడకు యివ్వాలి" అన్నది కామేశ్వరి.

'అమ్మయ్య తనను ఆడవాళ్ళిద్దరూ చూడలేదను కున్నాడు జగన్నాథం- మనసులో.

"అలాగే యిద్దాంలే జీతం వచ్చాక" అని అవతలి గదిలోకి వెళ్ళాడు.

'నేను వెళ్ళలేదు-నాకు తెలియదు. ఆవిడ వెళ్ళిం దేమో అని అంటానేమోనని ఆరా తీయడం కాకపోతే ఏమిటో యీయన మాటలు! పార్వతిని చూసినాయన నన్ను చూడకనా యీ అడగటం-'అందుకే ఉన్న నిజం చెప్పాననుకుంది కామేశ్వరి.

వెలాఖరున జగన్నాథం మిత్రుని మాటలు నిజమవ డంతో "సినిమా డబ్బు లివిగో! పార్వతికి అప్పు తీర్చు" అని కామేశ్వరికి డబ్బులివ్వలేదు.

"మగవాడిని ఎప్పుడలా ఎదురుగా ఎదిరించ కూడదు. ఒక వేళ రెండు మాటలు మొగుడున్నవాడు అన్నా యివతలికి రావాలి గాని ఎందుకన్నావని నిగ్గదీయ కూడదు_నాకు ఎందుకు హక్కు లేదు, స్వేచ్ఛ లేదు- అని ఎదిరించక తల వంచుకుని వాళ్ళు ఆఫీసు నుంచి యింటికి వచ్చేలోగా నీకు కావలసిన పనులు నువ్వు నేర్పరితనంగా చేసుకోవచ్చు. ఆ వాకవక్యమే ఆడదానికి కావలసింది" అని తనను కాపురానికి పంపించేముందు తల్లి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చి భర్తను సినిమా బాకీ తీర్చేందుకు డబ్బు లిమ్మని కామేశ్వరి అడగలేదు.

ఒకరి లోసుగులొకరికి తెలుసు కాని ఎవరూ దాన్ని గురించి మాట్లాడుకోరు.

ఏతావాతా పది మంది అనుకునేదేమంటే కామేశ్వరి గుణవతి. భర్త జగన్నాథమే ఇల్లు మానేజి చేస్తాడు. ఆవిడ చేతికి డబ్బు లివ్వడు-అని.

### ఆగమన గీతి

గుండెలో నిండుగా మల్లెపూవులు
విచ్చుకున్నట్లు
గాలిలో మెండుగా సుమ సుగంధాలు
అల్లుకున్నట్లు
ధరణిపై దండిగా ఆకుపచ్చని చెట్లు
పరచుకున్నట్లు
నింగిపై వెండితునకల్లా జిలుగు తారలు
తళుకుమన్నట్లు
గున్నమామిడికి పుల్లమామిళ్ళ గుత్తులుగా
ఊగుచున్నట్లు
మదిలో పసిడి కవితా వృక్షము
పల్లవించునట్లు
ఉగాది ఆగమన గీతి
హాయిగా తీయగా పాడవే కోయిలా
నిలపవే వలపు ఆమని మాకు ఇల!

— ఇసుకపల్లి సుజాత